RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23, Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022


# వివేక్

ఏప్రిల్ 2022

వివేకానికి, విజ్ఞానానికి, విజయానికి ప్రతీక

**Free Booklet**

# భారత ఆర్థికసర్వే (2021-22)



AP/TS
ఆల్ ఇన్ వన్ వాట్సాప్ గ్రూప్

ఆర్.సి రెడ్డి పబ్లికేషన్స్

Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022



# భారత ఆర్థిక సర్వే (2021-22)

## ముఖ్యాంశాలు

**1. జీడీపీ వృద్ధి:**

2021-22లో భారత ఆర్థికవ్యవస్థ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 9.2 శాతంగా నమోదైంది. రంగాల వారీగాచూస్తే వ్యవసాయ రంగంలో 3.9 శాతం, పారిశ్రామిక రంగంలో 11.8 శాతం, సేవలరంగంలో 8.2 శాతం వృద్ధిని అంచనా వేశారు.

**2. ద్రవ్యోల్బణం:**

2020-21 (ఏప్రిల్-డిసెంబర్)లో రిటైల్ ద్రవ్యోల్బణం (వినియోగ ,ధరలసూచీ- ఉమ్మడి-సిపిఐ-సి) 6.6 శాతంకాగా.. 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో 5.2 శాతంగా నమోదైంది.

**3. ఎగుమతులు:**

వస్తు ఉత్పత్తుల ఎగుమతులు మహమ్మారి ముందు నాటి పరిస్థితులను అధిగమించాయి. 2021-22లో వస్తు ఉత్పత్తుల ఎగుమతుల లక్ష్యం 400 బిలియన్ డాలర్లుకాగా 2021, డిసెంబర్ నాటికే లక్ష్యంలో 75 శాతంమేర అంటే 301.4 బిలియన్ డాలర్ల ఎగుమతులను సాధించింది.

**4. దిగుమతులు:**

వస్తు ఉత్పత్తుల దిగువంతులు కూడా కోవిడ్-19 ముందునాటి పరిస్థితులను తాకాయి. 2021-22 (ఏప్రిల్-డిసెంబర్) లో 68.9 శాతం వృద్ధి రేటుతో 443.8 బిలియన్ డాలర్లకు చేరాయి.

**5. వాణిజ్య లోటు:**

వస్తువుల ఎగుమతులు, దిగుమతులు రెండూ బలంగా పుంజు కోవడంతో పాటు మహమ్మారి పూర్వస్థాయిలను అధిగమించాయి. వాణిజ్య లోటు పెరిగి 2021-22 ఏప్రిల్-డిసెంబర్‌లో 142.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2019-20 (ఏప్రిల్- డిసెంబర్)లో 125.9 బిలియన్ డాలర్లు, 2020-21 (ఏప్రిల్-డిసెంబర్)లో 61.4 బిలియన్ డాలర్లుగా ఉంది.

**6. సేవల ఎగుమతులు, దిగుమతులు:**

ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో విధించిన ఆంక్షలు, పర్యాటక రంగ ఆదాయం తగ్గడం వంటివి జరిగినప్పటికీ 2020-21 (ఏప్రిల్-డిసెంబర్)తో పోల్చితే 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో భారతీయ సేవల ఎగుమతుల్లో 18.4 శాతం వృద్ధి నమోదై 177.7 బిలియన్ డాలర్లకు చేరింది.

2020-21 (ఏప్రిల్-డిసెంబర్)తో పోల్చితే 2021-22 (ఏప్రిల్- డిసెంబర్)లో సేవల దిగుమతులు కూడా 21.5 శాతం మేర పెరిగి 103.3 బిలియన్ డాలర్లకు చేరింది.

**7. కరెంట్ ఖాతా నిల్వ:**

2020-21 (ఏప్రిల్-సెప్టెంబర్) ఆర్థిక సంవత్సరంలో తొలి అర్ధ భాగంలో మిగులు కనిపించినప్పటికీ.. 2021-22 ఆర్థికసంవత్సరం తొలి అర్ధభాగంలో భారత కరెంట్ ఖాతా నిల్వ 3.1 బిలియన్ డాలర్ల (జీడీపీలో 0.2 శాతం) మేరలోటులోకి పడిపోయింది. వస్తువాణిజ్యంలో లోటు కొంత పెరగడంవల్ల ఈ పరిస్థితి ఎదురైంది.

**8. మూలధన ఖాతా:**

2020-21 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంతో పోల్చితే 2021-22 తొలి అర్ధభాగంలో నికర మూలధన ప్రవాహాలు మూడు రెట్లకంటే ఎక్కువగాపెరిగి 66.1 బిలియన్ డాలర్లు (జీడీపీలో 4.5 శాతం)గా నమోదైంది. విదేశీ పెట్టు బడులు నిరంతరంపెరగడం, రుణాలు ముఖ్యంగా బయటి వాణిజ్య రుణాలు (ఈసీబీఎస్), బ్యాంకింగ్ మూలధన, ఇతర మూలధన (ఐఎంఎఫ్ 17.9 బిలియన్ డాలర్ల ఎస్డీఆర్ కేటాయింపులతో సహా) ఈపరిస్థితికి కారణం.

**9. విదేశీ పెట్టుబడులు:**

ఈ పెట్టుబడుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డీఐ), విదేశీ పోర్ట్‌పోలియెూ పెట్టుబడులు (ఎఫ్పీఐ)లు



Scanned by TapScanner

## స్థిర ధరల్లో (2011-12) జీవీఏ (శాతాల్లో)

| | గత సంవత్సరంతో పోలిస్తే శాతాలలో మార్పు | | |
|---|---|---|---|
| | **2019-20** | **2020-21** | **2021-22** |
| **వ్యవసాయం, అడవులు మరియు మత్స్య రంగం** | **4.3** | **3.6** | **3.9** |
| **పరిశ్రమలు** | **(-) 1.2** | **(-) 7.0** | **11.8** |
| మైనింగ్ & క్వారింగ్ | (-) 2.5 | (-) 8.5 | 14.3 |
| తయారీ రంగం | (-) 2.4 | (-) 7.2 | 12.5 |
| విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా & ఇతర వినియోగిత సేవలు | 2.1 | 1.9 | 8.5 |
| నిర్మాణ రంగం | 1.0 | (-) 8.6 | 10.7 |
| **సేవా రంగం** | **7.2** | **(-) 8.4** | **8.2** |
| వాణిజ్యం, హోటల్స్, రవాణా, కమ్యూనికేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ సంబంధించిన సేవలు | 6.4 | (-) 18.2 | 11.9 |
| ఆర్థిక, రియల్ ఎస్టేట్ మరియు నిపుణుల సేవలు | 7.3 | (-)1.5 | 4.0 |
| పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ మరియు ఇతర సేవలు | 8.3 | (-)4.6 | 10.7 |
| **స్థిర ధరల్లో జీవీఏ (2011-12)** | **4.1** | **(-)6.2** | 8.6 |
| **స్థిర ధరల్లో జీడీపీ (2011-12)** | **4.0** | **(-)7.3** | 9.2 |

## నామమాత్రపు జీవీఏలో రంగాల వాటా (శాతాలలో)

| రంగం | **2019-20** మొదటి సవరించిన అంచనాలు | **2020-21** తాత్కాలిక అంచనాలు | **2021-22** మొదటి ముందస్తు అంచనాలు |
|---|---|---|---|
| **వ్యవసాయం, అనుబంధ రంగాలు** | 18.4 | 20.2 | 18.8 |
| పరిశ్రమలు | 26.7 | 25.9 | 28.2 |
| మైనింగ్, క్వారింగ్ | 1.9 | 1.6 | 2.3 |
| తయారీ రంగం | 14.7 | 14.4 | 15.4 |
| విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా | | | |
| ఇతర వినియోగిత సేవలు | 2.6 | 2.7 | 2.5 |
| నిర్మాణరంగం | 7.4 | 7.2 | 8.0 |
| సేవల రంగం | 55.0 | 53.9 | 53.0 |
| వాణిజ్యం, హోటల్లు, రవాణా, | | | |
| కమ్యూనికేషన్ సేవలు | | | |
| బ్రాడ్‌కాస్టింగ్‌కు సంబంధించినవి | 18.9 | 16.4 | 16.9 |
| ఆర్థిక, రియల్ ఎస్టేట్, | | | |
| నిపుణుల సేవలు | 21.2 | 22.1 | 20.9 |
| ప్రజాపాలన, రక్షణ, | | | |
| ఇతర సేవలు | 14.9 | 15.4 | 15.2 |
| జీవీఏ ప్రాథమిక ధరలలో | 100.0 | 100.0 | 100.0 |



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022

భాగంగాఉంటాయి. 2020-21 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంతో పోల్చితే 2021-22 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో మధ్యస్థంగా ఈపెట్టుబడులు 25.4 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇవి 2020-21లో 31.5 బిలియన్ డాలర్లు.

**10. విదేశీ రుణాలు:**

2021, జనవరి నాటి స్థాయితో పోల్చితే 22.3 బిలియన్ డాలర్ల మేర పెరిగి 2021, సెప్టెంబర్ చివరినాటికి విదేశీరుణాలు 593.1 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు.

- భారత ఆర్థిక వ్యవస్థ 2020-21లో (-) 7.3 శాతానికి తగ్గిన తర్వాత 2021-22లో పుంజుకొని 9.2 శాతం (స్థూలదేశీయోత్పత్తి) వృద్ధి రేటును నమోదు చేస్తుందని అంచనా.
- రంగాలవారీగా స్థూల జోడింపు విలువ (జీవీఏ)ను చూస్తే వ్యవసాయ రంగంలో 3.9 శాతం, పారిశ్రామికరంగంలో 11.8 శాతం, సేవారంగంలో 8.2 శాతం వృద్ధి నమోదు చేస్తుందని అంచనా.

**వివరాలు**

**జీడీపీ, జీవీఏ అంటే?:**

- జీడీపీ అనేది ఆర్థికవ్యవస్థలో ఆర్థిక కార్యకలాపాల విస్తృత కొలత. ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తిచేయబడిన అన్నివస్తువులు, సేవల నగదు విలువను ఇది సూచిస్తుంది.
- స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) నుంచి ఇంటర్మీడియెట్ వస్తువులపై విధించిన పన్నులను తీసేసి, ప్రభుత్వం ఇచ్చేరాయితీలను కలిపితే స్థూల జోడింపు విలువ (జీవీఏ) వస్తుంది.

**సాంకేతికంగా చూస్తే**

జీడీపీ= జీవీఏ+పన్నులు-రాయితీలు (వస్తువులపై)

జీవీఏ= జీడీపీ+రాయితీలు-పన్నులు (వస్తువులపై).

**ఇప్పటి పరిస్థితులకు అనుకూలమైంది?:**

- దేశ ఆర్థిక స్థితిని తెలుసుకునేందుకు జీడీపీ కీలక సూచిక. దేశాల ఆర్థిక వ్యవస్థలమధ్య పోలిక కోసం ఇది సూచికగా ఉపయోగ పడుతోంది. ఆర్థిక వ్యవస్థలో వివిధరంగాల ప్రగతిని తెలుసుకునేందుకు జీవీఏ ఉపయోగ పడుతుంది.

**దేశంలో జీవీఏను ఎప్పుడు ఆవిష్కరించారు?**

- జీవీఏ స్థాయిలోను జాతీయ ఖాతాలను సంకలనం చేయాలని యునైటెడ్ నేషన్స్ సిస్టమ్ ఆఫ్ నేషనల్ అకౌంట్స్ (ఎస్ఎన్ఏ) 2008లో సిఫార్సుచేసింది.
- యునైటెడ్ నేషన్స్ సిస్టమ్ ఆఫ్ నేషనల్ అకౌంట్స్ (ఎస్ఎన్ఏ) సిఫార్సుల మేరకు భారత ప్రభుత్వం స్థూలజోడింపువిలువ (జీవీఏ)ను 2015లో ప్రారంభించింది.

**పెట్టుబడులు:**

- స్థూలస్థిర మూలధన సృష్టి (జీఎఫ్సీఎఫ్) ద్వారా పెట్టుబడులను కొలు స్తారు. 2021-22లో పెట్టుబడులకు సంబంధించి 15 శాతం మేర అధిక వృద్ధిని నమోదు చేయనున్నట్లు అంచనా. 2020-21లో జీఎఫ్సీఎఫ్లో 10.8 శాతం రుణాత్మక వృద్ధి, 2019-20లో 5.4 శాతం వృద్ధి నమోదైంది.
- ప్రభుత్వ విధానపర చర్యలు, మూలధనవ్యయం, అవస్థాపనా వ్యయం ఆర్థికవ్యవస్థలో మూలధన సృష్టిని పెంచాయి. జీడీపీలో పెట్టుబడుల వాటాను ఏడేళ్ల గరిష్టానికి 29.6 శాతానికి (2021-22) చేర్చాయి.

**వ్యవసాయం**

- మహమ్మారి ప్రభావిత విధ్వంసాలకు అత్యంత తక్కువగా ప్రభావితమైన రంగం వ్యవసాయం.
- 2021-22లో వ్యవసాయరంగంలో వృద్ధిని 3.9



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022



శాతంగా అంచనా వేయగా.. ఇది అంతకు ముందు రెండేళ్లలో 3.6 శాతం, 4.3 శాతంగా నమోదయ్యాయి.

- స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వ్యవసాయ రంగ వాటా 18.8 శాతంగా ఉంది.
- 2020-21లో దేశ ఆహార ధాన్యాల ఉత్పత్తి 308.65 మిలియన్ టన్నులుగా నమోదైంది. 2019-20తో పోల్చితే ఇది 11.15 మిలియన్ టన్నులు అధికం.
- మంచి రుతుపవనాలు, రుణ లభ్యత విస్తరణ, పెట్టుబడుల్లో పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన ఉత్పాదితాలు అందుబాటులో ఉండటం తదితర కారణాలవల్ల వ్యవసాయరంగంలో వృద్ధి నమోదైంది.

**అనుబంధ రంగాల వాటాలో పెరుగుదల:**

- వ్యవసాయ, అనుబంధ రంగాల్లోని నాలుగు ప్రధాన అంశాలు.. 1. పంటలు, 2. పశుసంపద, 3. ఫారెస్ట్రీ, లాగింగ్, 4. చేపలవేట, చేపలసాగు.
- పశుసంపద, మత్స్యరంగాలు మంచి వృద్ధిని నమోదు చేశాయి. పంటల జీవీఏలో రుణాత్మక వృద్ధి (-1.6 శాతం) నమోదైనప్పటికీ పశుసంపద, మత్స్యరంగాల్లో గణనీయ వృద్ధివల్ల వ్యవసాయ రంగంలో అద్భుత వృద్ధి రేటు సాధ్యమైంది.
- వ్యవసాయ అనుబంధరంగాల ప్రాధాన్యాన్ని గుర్తించి.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంపై ఏర్పాటైన కమిటీ (డీఎఫ్ఐ, 2018).. పాడిపరిశ్రమ, పశుసంపద, కోళ్లపరిశ్రమ, మత్స్యరంగం, ఉద్యానరంగాలు వృద్ధికి చోదకశక్తులని.. వాటి కోసం ప్రత్యేక విధానాన్ని సిఫార్సు చేసింది.

**మొత్తం వ్యవసాయం జీవీఏలో వ్యవసాయం, అనుబంధరంగాల వాటా**

| వ్యవసాయం, అనుబంధ రంగాలు | వాటా శాతాలలో | |
|---|---|---|
| | 2011-12 | 2019-20 |
| ఎ) పంటలు | 12.1 | 10.7 |
| బి) పశువులు | 4 | 5.2 |
| సి) అడవులు | 1.5 | 1.3 |
| డి) మత్స్య మరియు చేపల పెంపకం | 0.8 | 1.2 |

**వ్యవసాయ రుణాలు:**

- 2020-21లో 15,00,000 కోట్ల వ్యవసాయ రుణాలు లక్ష్యంకాగా.. రూ. 15,75,398 కోట్ల రుణాలు నమోదయ్యాయి. అదేవిధంగా 2021-22లో వ్యవసాయ రుణ ప్రవాహ లక్ష్యాన్నిరూ. 16,50,000 కోట్లుగా నిర్ధారించారు.

**సాగునీరు:**

- దేశంలో నీటివినియోగంలో దాదాపు 80 శాతం వ్యవసాయ రంగానికే ఉపయోగిస్తున్నారు.
- దేశంలో మొత్తం నికర సాగువిస్తీర్ణంలో నికర సాగునీటి సదుపాయం ఉన్న విస్తీర్ణం 49 శాతం. సాగునీటి సదుపాయం విస్తీర్ణంలో 40 శాతం విస్తీర్ణానికి కాలువల వ్యవస్థ ద్వారా 60 శాతం విస్తీర్ణానికి భూగర్భ జలాల ద్వారా నీరు అందుతోంది.

**పంట వైవిధ్యం:**

- ప్రస్తుతం దేశంలో చెరకు, వరి, గోధుమ ఎక్కువగా సాగవుతుండటం వల్ల చాలా ప్రాంతాల్లో తీవ్రస్థాయిలో భూగర్భ జలవనరులు క్షీణించాయి. సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, రైతులకు అధిక ఆదాయం లభించేలా చేసేందుకు పంట వైవిధ్యం ఓమంచి మార్గం.
- కొంతప్రాంతాన్ని ప్రధానమైన తృణధాన్యాల నుంచి అధికవిలువైన ఉత్పత్తులకు మార్చడంవల్ల రైతులకు రాబడి గణనీయంగా పెరుగుతుందని రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేయడం (డిఎఫ్ఐ) కమిటీ తన నివేదికలో సిఫార్సుచేసింది. ఇలాచేయడంవల్ల నీటి వినియోగసామర్థ్యం పెరుగు తుందని, నేల ఆరోగ్యానికి స్థిరత్వం తీసుకురావడానికి దోహదం చేస్తుందని తెలిపింది.



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022

- ఈ నేపథ్యంలో ప్రాథమిక హరిత విప్లవ రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో పంట వైవిధ్య కార్యక్రమాన్ని (సీడీపీ) అమలు చేశారు. రాష్ట్రీయ కృషి వికాస్‌యోజన (ఆర్కేవీవై)లోఉప పథకంకింద 2013-14 నుంచి అమలుచేస్తున్నారు. వరికి బదులు తక్కువ నీరు అవసరమయ్యే నూనెగింజలు, పప్పులు, ముతక తృణధాన్యాలు, పోషకధాన్యాలు, పత్తి వంటి వాటిని పండిస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్లో 2015-16 నుంచి పంట వైవిధ్య కార్యక్రమం ద్వారా పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నారు.
- ధరల విధానం ద్వారా కూడా దేశంలో పంట వైవిధ్యాన్ని ప్రోత్సహి స్తున్నారు.

**కమతాల పరిమాణంలో క్షీణత:**

2003లో సగటు కమతం పరిమాణం 0.725 హెక్టార్లుకాగా ఇది 2013 నాటికి 0.592 హెక్టార్లకు, 2019 నాటికి 0.512 హెక్టార్లకు పడిపోయింది.

- చిన్న రైతుల సంఖ్యనుపెంచడం, పశుసంవర్ధక రంగానికి ప్రాముఖ్యత పెరగడంకోసం చిన్న వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం, వ్యవసాయేతర వ్యాపారాలను పెంచడం, పశుపోషణ, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమలతో సహా అనుబంధ కార్యకలాపాల అభివృద్ధి వంటి చర్యలపై దృష్టి సారించడం అవసరం.

## ద్రవ్యోల్బణం

దేశంలో వినియోగ ధరల సూచీ- ఉమ్మడి (సీపీఐ-సీ)తో రిటైల్ ద్రవ్యోల్బణాన్ని కొలుస్తారు. కోవిడ్-19 ఆంక్షలు, లాక్‌డౌన్, రాత్రి కర్ఫ్యూల కారణంగా పంపిణీ చైన్లో విధ్వంసం కారణంగా 2020-21లో రిటైల్ ద్రవ్యోల్బణం 6.2 శాతంగా నమోదైంది. 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.2 శాతం కాగా 2020-21 (ఏప్రిల్-డిసెంబర్)లో ఇది 6.6 శాతంగా నమోదైంది.

**రిటైల్ ద్రవ్యోల్బణం:**

ఆహారం, పానీయాలు; ఇంధనం, కాంతి మినహా ద్రవ్యోల్బణాన్ని రిటైల్ ద్రవ్యోల్బణంగా పరిగణిస్తారు. ఇది 2021 (ఏప్రిల్-డిసెంబర్)లో 5.9 శాతంకాగా. 2020 (ఏప్రిల్-డిసెంబర్)లో 5.4 శాతంగా నమోదైంది. సాంప్రదాయంగా మొత్తం ద్రవ్యోల్బణం నుంచి ఆహారం, పానీయాలు; ఇంధనం, విద్యుత్ శక్తి సమూహాలను మినహాయించి ప్రధాన ద్రవ్యోల్బణాన్ని లెక్కిస్తారు. అయితే సిపిఐ-సిలో సాపేక్షంగా పెద్దబరువులు కలిగిన 'వాహనానికి పెట్రోల్' మరియు 'వాహనానికి డీజిల్' వంటి ప్రధాన ఇంధనవస్తువులు' ఇంధనం మరియు విద్యుత్ శక్తి'లో చేర్చబడలేదు. ఈ ఇంధన వస్తువులు 'రవాణా మరియు కమ్యూనికేషన్'లో చేర్చబడ్డాయి. ఇంధనధరల పెరుగుదల ప్రధాన ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతోంది.

**ఆహార ద్రవ్యోల్బణం:**

2020-21 (ఏప్రిల్-డిసెంబర్)లో ఆహార ద్రవ్యోల్బణం 9.1 శాతం కాగా.. 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో ఇది 2.9 శాతంగా నమోదైంది.

## పారిశ్రామికరంగం

2020-21లోపారిశ్రామిక రంగం రుణాత్మక వృద్ధిని (-7 శాతం) నమోదు చేసినప్పటికీ 2021-22లో 11.8 శాతం వృద్ధిని అంచనా వేశారు.

| రంగం | వార్షిక వృద్ధి రేటు | |
|---|---|---|
| | 2020-21 | 2021-22 |
| పరిశ్రమలు | (-)7.0 | 11.8 |
| ఎ) మైనింగ్, క్వారీయింగ్ | (-) 8.5 | 14.3 |
| బి) తయారీ | (-) 7.2 | 12.5 |
| సి) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర వినియోగిత సేవలు | 1.9 | 8.5 |
| డి) నిర్మాణ రంగం | (-) 8.6 | 10.7 |



Scanned by TapScanner

**ప్రధాన పరిశ్రమల సూచీ:**

ఎనిమిది ప్రధాన పరిశ్రమల్లో ఉమ్మడిగా, విడివిడిగా పురోగతిని నెలవారీ ప్రధాన పరిశ్రమల సూచీ (ఐసీఐ) కొలుస్తుంది. ఈ ఎనిమిది ప్రధాన పరిశ్రమలు- బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంటు, విద్యుత్, పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ ఎనిమిది మూలపారిశ్రామిక రంగాల భారత్వం 40.27 శాతం.

2020-21 (ఏప్రిల్-నవంబర్)లో నమోదైన ఐసీఐ సూచీ వృద్ధిరేటు (- 11.1 శాతం)తో పోల్చితే 2021-22 (ఏప్రిల్- నవంబర్)లో ఐసీఐ సూచీ వృద్ధిరేటు 13.7 శాతం.

**కేంద్రప్రభుత్వ రంగ సంస్థల పురోగతి:** దేశపారిశ్రామిక రంగంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు కీలకమైనవి. 2020, మార్చి 31 నాటికి చూస్తే 256 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇవి 2019-20లో రూ. 93,295 కోట్ల నికరలాభాలను ఆర్జించాయి. ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ, కార్పొరేట్ పన్ను, డివిడెండ్ తదితరాల రూపంలో ఈ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ద్వారా ఖజానాకు రూ. 3,76,425 కోట్లు లభించింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 14,73,810 మంది పని చేస్తున్నారు.

## సేవారంగం

- 2020-21లో దేశంలో సేవల రంగం 8.4 శాతం క్షీణతను నమోదు చేసింది. 2021-22లో వృద్ధిని 8.2 శాతంగా అంచనావేశారు. భారత ఆర్థిక వ్యవస్థలో దాదాపు సగంవాటా సేవలదే. కోవిడ్ -19 ఆంక్షలు సేవలరంగాన్ని ముఖ్యంగా హ్యూమన్ కాంటాక్ట్ అవసరమైన సేవలపై తీవ్రప్రభావం చూపాయి. అయినప్పటికీ 2020-21లో 8.4 క్షీణతను నమోదు చేసు కున్న సేవల రంగం పుంజుకొని 2021-22లో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఫైనాన్స్/రియల్ ఎస్టేట్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఉప సేవల రంగాలు కోవిడ్ ముందునాటి పరిస్థితులను చేరుకున్నాయి. ప్రయాణం, వాణిజ్యం, హోటళ్లు ఇంకా తేరుకోవాల్సి ఉంది.

**ఐటీ బీపీఎం సేవలు:**

- భారతీయ సేవలరంగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ-బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (ఐటీ-బీపీఎం) కీలకవిభాగం. నాస్కామ్ ముందస్తు అంచనాల ప్రకారం 2020-21లో ఐటీ-బీపీఎం రాబడులు (ఈ- కామర్స్‌నహా) 2.26 శాతం వృద్ధితో 194 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరాయి. అదేవిధంగా అదనంగా 1.38 లక్షల ఉద్యోగాలు లభించాయి.

| వాణిజ్య సేవలు | | | | |
|---|---|---|---|---|
| అమెరికా డాలర్ బిలియన్లలో | | | | |
| రకం | 2019-20 | 2020-21 | 2020-21 (ఏప్రిల్-డిసెంబర్) | 2021-22 (ఏప్రిల్-డిసెంబర్) |
| సేవల ఎగుమతులు | 213.2 | 206.1 | 150.1 | 177.7 |
| సేవల దిగుమతులు | 128.3 | 117.5 | 85.0 | 103.3 |

## చెల్లింపుల ఖాతా

**వస్తు ఉత్పత్తుల ఎగుమతులు:**

2021-22లో వస్తు ఉత్పత్తుల ఎగుమతుల లక్ష్యం 400 బిలియన్ డాలర్లు. 310.4 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసి ఇప్పటికే 75 శాతం లక్ష్యాన్ని చేరుకుంది. వస్తు ఉత్పత్తుల ఎగుమతులు కోవిడ్-19 ముందు నాటి స్థాయికి చేరుకున్నాయి. 2020-21 (ఏప్రిల్-డిసెంబర్)తో పోల్చితే వస్తు ఉత్పత్తుల ఎగుమతి విలువ 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో 49.7 శాతం వృద్ధి తో 301.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2019-20 (ఏప్రిల్ -డిసెంబర్)తో పోల్చితే ఇది 26.5 శాతం వృద్ధిగా అంచనా వేయబడింది.



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022

- ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఆర్థిక ఉద్దీపనలను ప్రకటించడంతో కీలక ఎగుమతి మార్కెట్లు కొంతమేర పుంజుకున్నాయి. ప్రభుత్వం భారీ స్థాయిలో ఊతమివ్వడంతో 2021-22లో ఎగుమతులు గణనీయంగాపెరిగాయి. పెట్రోలియం, చమురు, కందెనలు (పీవోఎల) ఎగుమతులు (మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 15 శాతం) అధిక వృద్ధిరేటును సాధించాయి. అదేవిధంగా ఇంజనీరింగ్ ఉత్పత్తులు, రత్నాభరణాలు, ఫార్మాస్యూటికల్స్, రసాయనాలు వంటి పీవోఎల్యేతర ఎగుమతులు కూడా పెరిగాయి.

**ఎగుమతుల దేశాలు:**

- 2021 (ఏప్రిల్-నవంబర్)లో చూస్తే మనదేశం నుంచి అత్యధికంగా యూఎస్ఏకు ఎగుమతులు జరిగాయి. తర్వాతి స్థానాల్లో యూఏఈ, చైనా నిలిచాయి.
- భారత ఎగుమతుల్లో 40 శాతం వాటాకేవలం ఏడు దేశాల (యూఎస్ఏ, యూఏఈ, చైనా, బంగ్లాదేశ్, హాంకాంగ్, సింగపూర్, నెదర్లాండ్స్)కు పరిమితమవుతోంది. ఎగుమతులను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ద్వైపాక్షిక, ప్రాంతీయ స్థాయిలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతోంది. ఈ చర్చలు ఫలప్రదమైతే ఎగుమతి వస్తువులు, కేంద్రాలు పరంగా గణనీయ పురోగతి సాధ్యం కానుంది.

**వస్తు ఉత్పత్తుల దిగుమతులు:**

- వస్తుఉత్పత్తుల దిగుమతులు కూడా మహమ్మారి పూర్వ స్థాయికి చేరుకున్నాయి. 2019-20 (ఏప్రిల్-డిసెంబర్)తో పోల్చితే 21.9 శాతం, 2020-21 (ఏప్రిల్-డిసెంబర్)తో పోల్చితే 68.9 శాతం వృద్ధితో 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో దిగుమతుల విలువ 443.8 బిలియన్ డాలర్లకు చేరింది. బంగారం, సిల్వర్ దిగుమతులు (మొత్తం దిగుమతుల్లో 9.1 శాతంవాటా), పీవోఎల్ దిగుమతులు (26.6 శాతంవాటా), పీవోఎల్యేతర దిగుమతులు, బంగారం, వెండియేతర దిగుమతులు (64.3 శాతం వాటా) సకారాత్మక వృద్ధిని నమోదు చేశాయి. 2021 (ఏప్రిల్-నవంబర్)లో చైనా, యూఏఈ, యూఎస్ఏ నుంచి అత్యధిక దిగుమతులు జరిగాయి.

**వాణిజ్య ఖాతా:**

- 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో వస్తు ఉత్పత్తుల వాణిజ్య లోటు 142.4 బిలియన్ డాలర్లుకాగా.. ఇది 2020-21 (ఏప్రిల్- డిసెంబర్)లో 61.4 బిలియన్ డాలర్లు, 2019-20 (ఏప్రిల్- డిసెంబర్)లో 125.9 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

**సేవల ఎగుమతులు:**

- కోవిడ్-19 మహమ్మారి ప్రభావిత ఆంక్షలు, బలహీన పర్యాటక ఆదాయం ఉన్నప్పటికీ 2020-21 (ఏప్రిల్-డిసెంబర్)తోపోల్చితే 2021-22 (ఏప్రిల్-డిసెంబర్)లో భారతీయ సేవల రంగం ఎగుమతులు 18.4 శాతం వృద్ధితో 177.7 బిలియన్ డాలర్లకు చేరాయి. 2019-20 (ఏప్రిల్- డిసెంబర్)తో పోల్చితే ఈ వృద్ధి 11 శాతంగా ఉంది. సేవల రంగం ఎగుమతులు మహమ్మారి పూర్వ స్థాయిని అధిగమించాయి. మొత్తం సేవల రంగం ఎగుమతుల్లో కంప్యూటర్, బిజినెస్, రవాణా సేవల వాటా 80 శాతానికి పైగానే ఉంది.
- 2021-22 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థం (ఏప్రిల్-డిసెంబర్)లో ఎగుమతి అయిన సేవల రంగ వస్తువుల్లో కంప్యూటర్ సేవలు 49 శాతం వాటాతో తొలి స్థానంలో నిలిచాయి.

**సేవల దిగుమతులు:**

- 2020-21 (ఏప్రిల్-డిసెంబర్)తో పోల్చితే 2021-22 (ఏప్రిల్- డిసెంబర్)లో సేవల దిగుమతులు 21.5 శాతం మేర వృద్ధితో 103.3 బిలియన్ డాలర్లకు చేరాయి. 2019-20 (ఏప్రిల్-డిసెంబర్) తో పోల్చితే ఈ వృద్ధి 6.2 శాతంగా నమోదైంది. సేవలదిగుమతుల



AP/TS ఆల్ ఇన్ వన్ వాట్సాప్ గ్రూప్
Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022



పెరుగుదలకు ప్రధానంగా వ్యాపారం, రవాణా, ప్రయాణం, కంప్యూటర్ సేవల దిగుమతుల పెరుగుదల కారణం. మొత్తం దిగుమతుల్లో వీటివాటా 75 శాతం.

**ప్రైవేటు బదిలీలు:**

- నికరప్రైవేట్ బదిలీలు.. ప్రధానంగా విదేశాలలో ఉద్యోగంచేస్తున్న భారతీయుల చెల్లింపులను సూచిస్తాయి మొదటి అర్ధభాగంలో (ఏప్రిల్-సెప్టెంబర్, 2021-22) ఈబదిలీల మొత్తం 38.4 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 2020-21, ఏప్రిల్-సెప్టెంబర్‌తో పోల్చితే 7.2 శాతం అధికం. 2021, నవంబర్‌లో ప్రపంచబ్యాంకు విడుదల చేసిన వలసలు, అభివృద్ధినివేదిక-35 ప్రకారం 2021లోభారతదేశం (ప్రస్తుత యూఎస్ డాలర్ల పరంగా) ప్రపంచంలో అతిపెద్ద రెమిటెన్స్ స్వీకర్తదేశంగా కొనసాగుతోంది. 2008 నుంచి ఇదే ఒరవడి కొనసాగుతోంది.

**అదృశ్యాలు:**

- నికర సర్వీసుల రాబడులు, ప్రైవేటు బదిలీల నేపథ్యంలో 2021-22 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో నికర అదృశ్యాల మొత్తం 72.1 బిలియన్ డాలర్లుగా నిలిచింది. 2020-21 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో ఇది 60.1 బిలియన్ డాలర్లు కాగా.. 2019-20 ఆర్థికసంవత్సరం ప్రథమార్ధం 63.7 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

**కరెంటు ఖాతా నిల్వ:**

- 2020-21 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో మిగులు కనిపించినప్పటికీ 2021-22 ఆర్థికసంవత్సరం ప్రథమార్థంలో భారతదేశ కరెంటు ఖాతా నిల్వలు 3.1 బిలియన్ డాలర్ల లోటు (జీడీపీలో 0.2 శాతం) లోకి పడిపోయాయి. అయితే 2019-20 (మహమ్మారికి ముందు) ఆర్థికసంవత్సరం తొలి అర్ధసంవత్సర నిల్వలోటు 22.6 బిలియన్ డాలర్లతో పోల్చితే ఇది తక్కువే.

**క్యాపిటల్ ఖాతా:**

- 2021-22 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలో నికర మూలధన ప్రవాహాల మొత్తం 66.1 బిలియన్ అమెరికన్ డాలర్లకు ( ఇది జీడీపీలో 4.5 శాతం) చేరింది. ఇది 2020-21 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధసంవత్సరంలో నమోదైన మూలధన ప్రవాహాలకు మూడురెట్లు అదనం. నిరంతర విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు, రుణాల్లో పెరుగుదల ముఖ్యంగా బయటి వాణిజ్యరుణాలు (ఈసీబీలు), బ్యాంకింగ్ మూలధనం, ఇతర మూలధనాలు (ఐఎంఎఫ్ 17.9 బిలియన్ డాలర్ల ఎస్‌డీఆర్ కేటాయింపులతో సహా).

**విదేశీ పెట్టుబడులు:**

- మూలధన ఖాతాలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) కీలకమైనవి. 2021-22 ఆర్థికసంవత్సరం తొలి అర్ధభాగంలో విదేశీపెట్టుబడుల ప్రవాహాలు (ఎఫ్ఐఐలు) 25.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈమొత్తం 2020-21 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో 31.5 బిలియన్లుగా నమోదైంది.
- 2021-22 తొలి అర్ధసంవత్సరంలో అత్యధిక ఎఫ్‌డీఐలను ఆకర్షించిన రంగాలు:

కంప్యూటర్, హార్డ్‌వేర్ : 22.9 శాతం.

ఆటోమొబైల్స్ పరిశ్రమ: 15.8 శాతం.

సేవల రంగం: 10.1 శాతం.

వాణిజ్యం: 6.6 శాతం.

టెలీకమ్యూనికేషన్లు: 1.2 శాతం.

పై అయిదు రంగాలు కలిపి: 56.6 శాతం.

అత్యధిక ఎఫ్‌డీఐలు ఎక్కడి నుంచి వచ్చాయనే వివరాలను చూస్తే.. సింగపూర్ వాటా: 25.9 శాతం,

యూఎస్ఏ వాటా: 14.9 శాతం,

మారిషస్: 13.9 శాతం.



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022

నెదర్లాండ్స్: 6.9 శాతం.

జపాన్: 2.6 శాతం.

పైఅయిదుదేశాలు కలిపి: 64.1 శాతం.

**ఫారెక్స్ నిల్వలు:**

- 2021-22లో భారత విదేశీమారకద్రవ్య నిల్వలు బాగాపెరిగి.. 2021, డిసెంబర్ చివరి నాటికి 633.6 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది 2021, మార్చి చివరి నాటికి 577 బిలియన్ డాలర్లుగా ఉంది. 2021, నవంబర్ చివరి నాటికి చూస్తే విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచింది. తొలిమూడు స్థానాల్లో చైనా, జపాన్, స్విట్జర్లాండ్‌లు కొనసాగుతున్నాయి.

**మారకపు రేటు:**

- 2020-21లో యూఎస్ డాలర్‌తో భారతీయ రూపాయి మారకపు విలువ 4.5 శాతం మేర క్షీణించింది. 2021, మార్చితో పోల్చితే 2021, డిసెంబర్‌లో రూపాయి విలువ 3.4 శాతం పడిపోయింది. టర్కిష్ లీరా, అర్జెంటీనా పెసో, థాయ్ బాత్, ఫిలిప్పీన్స్ పెసో వంటి సహచర అభివృద్ధి చెందుతున్న సహచర దేశాల మార్కెట్‌తో పోల్చితే మన రూపాయి క్షీణత స్వల్పంగానే ఉంది. 2021, మార్చితో పోల్చితే 2021, డిసెంబర్‌లో యూరో, జపనీస్ యెన్, పౌండ్ స్టెర్లింగ్‌తో భారతీయ రూపాయి మారకపు విలువ వరుసగా 1.8 శాతం, 1.3 శాతం, 0.6 శాతం మేర పెరిగింది.

**విదేశీ రుణం:**

2021, సెప్టెంబర్ చివరినాటికి భారత విదేశీ రుణం 593.1 బిలియన్ డాలర్లు. 2021, జూన్ చివరినాటితో పోల్చితే 22.3 బిలియన్ డాలర్లు (3.9 శాతం) పెరిగింది. విదేశీ రుణాల్లో అతిపెద్దదైన వాణిజ్య రుణాల విలువ 2021, సెప్టెంబర్‌లో 218.8 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2021, జూన్ త్రైమాసికంతో పోల్చితే 2021, సెప్టెంబర్ త్రైమాసికానికి 2.5 శాతం మేర పెరుగుదల కనిపించింది.

- 2021, జూన్‌తో ముగిసిన త్రైమాసికంతో పోల్చితే సెప్టెంబర్‌లో ముగిసిన త్రైమాసికానికి ఒకేవిధమైన స్థాయితో 141.6 బిలియన్ డాలర్ల మేర ఎన్ఆర్ఐ డిపాజిట్లు నమోదయ్యాయి. 2021, సెప్టెంబర్‌లో ముగిసిన త్రైమాసికానికి స్వల్పకాలిక వాణిజ్య పరపతి 97.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2021, సెప్టెంబర్ నాటికి వాణిజ్య రుణాలు, ఎన్ఆర్ఐ డిపాజిట్లు, స్వల్పకాలిక వాణిజ్య పరపతి కలిపి మొత్తం విదేశీ రుణాల్లో 77.2 శాతం వాటా ఉంది. 2021, సెప్టెంబర్ చివరి నాటికి విదేశీ రుణాల్లో 51 శాతం వాటాతో యూఎస్ డాలర్ విలువ కలిగిన రుణం భారతదేశ బాహ్య రుణంలో అతిపెద్ద భాగంగా ఉంది. 32.2 శాతం వాటాతో భారత రూపాయి తర్వాతి స్థానంలో ఉంది.

## మౌలిక వసతులు

- ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా మౌలిక వసతులు అనేవి వెన్నెముక. ఓ దేశం తన తులనాత్మక ప్రయోజనాన్ని ఉపయోగించుకోవడంలోనూ, వ్యయ పోటీతత్వాన్ని పెంపొందించుకోవడంలో దేశ సామర్థ్యాన్ని మౌలిక సదుపాయాల పరిధి, నాణ్యత నిర్ధారిస్తాయి. సామాజిక, ఆర్థిక పరివర్తనకు మౌలిక వసతులు చుక్కాని వంటివి.

**జాతీయ మౌలికవసతుల పైపులైన్ (ఎన్ఐపీ):**

2024-25 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల భారతదేశ జీడీపీ లక్ష్యాన్ని చేరుకోవాలంటే భారతదేశం మౌలిక వసతులపై ఈ సంవత్సరాల్లో 1.4 ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. 2008-17 మధ్య ఆర్థిక సంవత్సరాల్లో భారతదేశం మౌలికవసతులపై 1.1 ట్రిలియన్ డాలర్ల మేర పెట్టుబడి పెట్టింది. అయినప్పటికీ మౌలిక వసతులపై పెట్టుబడులను గణనీయంగా పెంచుకోవడం పెద్ద సవాలే. ఈ



Scanned by TapScanner

నేపథ్యంలో ప్రభుత్వం జాతీయ మౌలిక వసతుల పైపులైన్ (ఎన్ఐపీ)ను ఆవిష్కరించింది. 2020–25 మధ్య రూ. 111 లక్షల కోట్ల (1.5 ట్రిలియన్ డాలర్ల) మేర మౌలికవసతుల పెట్టుబడులు దీని లక్ష్యం. దేశ వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పన జరగాల్సి ఉంది. దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం కూడా ఈ పైపులైన్ లక్ష్యంగా ఉంది.

- 6,835 ప్రాజెక్టులతో ఎన్ఐపీ ప్రారంభం కాగా.. తర్వాత ప్రాజెక్టుల సంఖ్యను 9 వేలకు పెంచారు. 34 మౌలిక వసతుల ఉప రంగాలను కవర్చేస్తూ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. 2020–2025 మధ్య ఇంధనం (24 శాతం), రహదారులు (19 శాతం), పట్టణ (16 శాతం), రైల్వేలు (13 శాతం) మౌలిక వసతుల మూలధన వ్యయంలో 70 శాతా వాటాను కలిగి ఉంటాయి.

**రోడ్డు రవాణా:**

- రోడ్డు రవాణా అనేది అత్యంత తక్కువ ఖర్చుతో కూడిన, సౌకర్య వంతమైన రవాణా వ్యవస్థల్లో ఒకటి. భారతదేశంలో అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకున్న మరియు సౌకర్యవంతమైన రవాణా మార్గాలలో ఒకటి. సరుకు రవాణా, ప్రయాణికుల రవాణాకు ముఖ్యమైంది. డోర్ టు డోర్ డెలివరీకి అత్యంత అనుకూలమైంది. దేశ రహదారి నెట్వర్క్లో జాతీయ రహదారులు (ఎన్హెచ్), రాష్ట్ర హైవేలు (ఎస్హెచ్), జిల్లా రహదారులు, గ్రామీణ రహదారులు, అర్బన్ రహదారులు, ప్రాజెక్టు రహదారులు భాగంగా ఉంటాయి. 66.45 లక్షల కి.మీ. రహదారులతో అమెరికా ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండగా.. 63.71 లక్షల కి.మీ. రహదారులతో భారత్ రెండోస్థానంలో నిలిచింది.

- 2013–14 నుంచి చూస్తే జాతీయ రహదారుల నిర్మాణాలు నిలకడగా పెరుగుతున్నాయి. 2019–20లో 10,237 కి.మీ. మేర నిర్మాణం జరగ్గా.. 30.2 శాతం వృద్ధితో 2020–21లో 13,327 కి.మీ. నిర్మాణం జరిగింది. రోజుకు జరుగుతున్న నిర్మాణ విస్తీర్ణం 2019–20లో 28 కి.మీ. కాగా.. ఇది 2020–21లో 36.5 కి.మీ.కు పెరిగింది.

**రైల్వేలు:**

- ప్రపంచంలో సింగిల్ మేనేజ్మెంట్ కింద ఉన్న మూడో అతిపెద్ద నెట్వర్క్గా భారతీయ రైల్వేలు కొనసాగుతున్నాయి. 68,102 కి.మీ. నిడివిగల ఇండియన్ రైల్వే.. సురక్షిత, సమర్థ, పోటీతత్వ, ప్రపంచస్థాయి రవాణా వ్యవస్థను కలిగి ఉంది. 2014–21 మధ్యకాలంలో సగటున ఏడాదికి 1,835 కి.మీ. మేర ట్రాక్లను ఏర్పాటుచేశారు. ఇది 2009–14 మధ్యకాలంలో 720 కి.మీ.గా నమోదైంది. 2020–21లో భారతీయ రైల్వేలు ద్వారా 1.23 బిలియన్ టన్నుల సరుకు రవాణా, 1.25 బిలియన్ల ప్రయాణికుల రవాణా జరిగింది. కోవిడ్–19 విపత్తు సమయంలోనే 2020–21లో 1230.9 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరిగింది. ఇది 2019–20లో 1208.4 మిలియన్ టన్నులుగా ఉంది. 2019–20లో 8,086 మిలియన్ల ప్రయాణికులను తమతమ గమ్యస్థానాలకు చేర్చగా ఇది 2020–21లో 1,250 మిలియన్లుగా నమోదైంది.

**పౌర విమానయానం:**

- ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏవియేషన్ మార్కెట్లలో భారత్ ఒకటిగా కొనసాగుతోంది. 2013–14లో దేశీయ ప్రయాణికులు 61 మిలియన్లు కాగా.. ఇది 2019–20లో దాదాపు 137 మిలియన్లకు చేరింది. అంటే దాదాపు ఏడాదికి 14 శాతం వృద్ధి కనిపించింది.



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022

**పోర్టులు:**

- ఓ ఆర్థిక వ్యవస్థలో పోర్టుల పురోగతి అనేది ఆ ఆర్థిక వ్యవస్థ వాణిజ్య పోటీతత్వానికి కీలకమైంది. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా పోర్టుల సామర్థ్యాన్ని పెంచడం ప్రభుత్వానికి ప్రాధాన్యతగా ఉంది. 2014, మార్చి చివరినాటికి 13 భారీ పోర్టుల సామర్థ్యం ఏడాదికి 871.52 మిలియన్ టన్నులుగా నమోదైంది. 79 శాతం వృద్ధితో ఇది 2021 మార్చి చివరినాటికి 1,560.61 మిలియన్ టన్నులకు చేరింది. ఒక్క 2020-21లో 672.68 మెట్రిక్ టన్నుల ట్రాఫిక్‌ను ఈ పోర్టులు నిర్వహించాయి.

**టెలికం:**

భారతదేశం.. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద టెలీకమ్యూనికేషన్ మార్కెట్. 2014లో మొత్తం 933.02 మిలియన్ల టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉండగా.. ఈ సంఖ్య 2021, మార్చి నాటికి 1200.88 మిలియన్లకు చేరింది. 2021, మార్చి నాటి గణాంకాలను పరిశీలిస్తే మొత్తం సబ్‌స్క్రైబర్లలో 45 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా.. 55 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. 2015, మార్చి నాటికి ఇంటర్నెట్ సబ్‌స్క్రైబర్లు 302.33 మిలియన్లు కాగా ఇది 2021, జూన్ నాటికి 833.71 మిలియన్లకు పెరిగింది.

**విద్యుత్:**

- 2021, మార్చి 31 నాటి గణాంకాలను చూస్తే దేశంలో మొత్తం విద్యుత్ స్థాపిత సామర్థ్యం 459.15 గిగావాట్లుగా ఉంది.
- పునరుత్పాదక ఇంధనం (సోలార్, పవన, బయోమాస్, చిన్న జల విద్యుత్ ప్రాజెక్టులు): పునరుత్పాదక ఇంధన రంగంలో అధిక వృద్ధి కనిపిస్తోంది. 2021, అక్టోబర్ 31 నాటికి భారతదేశ మొత్తం పునరుత్పాదక ఇంధన స్థాపిత సామర్థ్యం 103.05 గిగావాట్లకు చేరింది. దేశ స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో పునరుత్పాదక ఇంధనం వాటా 24.71 శాతం కాగా.. 2020-21లో దాదాపు 10.7 శాతం విద్యుదుత్పత్తి జరిగింది.

## సాంఘిక రంగం

**ఆరోగ్యం:**

2025 నాటికి ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం జీడీపీలో 2.5 శాతానికి చేర్చాలని జాతీయ ఆరోగ్య విధానం, 2017 స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యంపై చేసే వ్యయాలు 2019-20లో 1.3 శాతం కాగా ఇది 2021-22 నాటికి 2.1 శాతానికి చేరింది. జాతీయ ఆరోగ్య మిషన్‌కు అదనంగా కేంద్ర బడ్జెట్ (2021- 22) ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ను ప్రకటించింది. ఇది కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిక పథకం. వచ్చే అయిదేళ్లలో రూ. 64,180 కోట్లతో ప్రాథమిక, మాధ్యమిక, తృతీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచడం ఈ పథకం లక్ష్యం. అదే విధంగా ప్రస్తుతమున్న జాతీయ సంస్థలను పటిష్టం చేయడం, కొత్త సంస్థలను ఏర్పాటు చేయడం కూడా ఈ పథకం కింద లక్ష్యాలుగా నిర్దేశించారు. 2021-22 కేంద్ర బడ్జెట్లో కోవిడ్ టీకా కార్యక్రమానికి రూ. 35,000 కోట్లు కేటాయించారు.

**విద్య:**

- 2019-20 లో 26.45 కోట్ల చిన్నారులు పాఠశాలల్లో నమోదయ్యారు.
- విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి అనేది పాఠశాలల్లో ఉపాధ్యాయుల లభ్యతను సూచిస్తోంది. 2012-13 నుంచి 2019-20 వరకు వరుసగా ఈ నిష్పత్తిలో పురోగతి కనిపించింది. ప్రాథమిక స్థాయిలో ప్రతి 34 మందికి ఒక ఉపాధ్యాయుడు అందుబాటులో ఉండగా.. ఇది 26కు చేరింది. అదే విధంగా ప్రాథమికోన్నత


Scanned by TapScanner

పాఠశాలల్లో 23 నుంచి 18కు చేరింది. సెకండరీ పాఠశాలల్లో 30 నుంచి 18కు చేరింది. హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో 39 నుంచి 26కు చేరింది. పాఠశాలల సంఖ్య పెరగడం, టీచర్ల లభ్యత పెరగడం, పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటం వల్ల నమోదు పెరుగుతుంది. అదే విధంగా డ్రాప్ట్ తగ్గుతుంది.

**కోవిడ్-19 ప్రభావం:**

- సమాజంలో ముఖ్యంగా అణగారిన వర్గాల్లో పిల్లలకు విద్యను దగ్గర చేయడం, డ్రాపౌట్, అభ్యసన అసమానతలు ఇప్పటికీ సవాళ్లుగానే ఉన్నాయి. విపత్తు సమయంలో పాఠశాలలను మూసేసినప్పుడు ఆన్‌లైన్ లెర్నింగ్ అనేది అత్యంత సురక్షిత విధానం. ఏఎస్ఈఆర్ అధ్యయనం ప్రకారం స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో లేకపోవడం, నెట్వర్క్ సమస్యలు వంటివాటిని ఎదుర్కొన్నారు.

**ఉన్నత విద్య:**

- 2019-20లో ఉన్నతవిద్యలో స్థూల నమోదు నిష్పత్తి 27.1గా నమోదైంది. ఇది 2018-19లో 26.3 శాతంగా నమోదైంది. పురుషులకు సంబంధించి 2018-19లో 26.3 శాతం ఉండగా ఇది 2019-20 నాటికి 26.9 శాతానికి పెరిగింది. అదే విధంగా మహిళలలో ఇవి వరుసగా 26.4 శాతం, 27.3 శాతంగా రికార్డయ్యాయి.

**పేదరికం:**

**బహుముఖ పేదరికం:**

నీతి ఆయోగ్ విడుదల చేసిన బహుముఖ పేదరిక సూచీ ప్రకారం భారత్‌లో 25 శాతం కుటుంబాలు ఈ రకం పేదరికాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ విషయంలో బీహార్ 51.91 శాతంతో మొదటిస్థానంలో ఉండగా తర్వాతి స్థానాల్లో జార్ఖండ్ (42.16 శాతం), ఉత్తరప్రదేశ్ (37.79 శాతం), మధ్యప్రదేశ్ (36.65 శాతం), అస్సాం (32.67 శాతం), రాజస్థాన్ (39.46 శాతం) ఉన్నాయి.

**అదనపు సమాచారం**

**వ్యవసాయం:**

ఏ రంగంలోనైనా వృద్ధికి పెట్టుబడి అవసరం. జీవీఏతో పోల్చితే వ్యవసాయ, అనుబంధ రంగాల్లో స్థూల మూలధన సృష్టిలో హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడుల్లో తీవ్ర హెచ్చు తగ్గులు ఇందుకు కారణం. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పెట్టుబడులు నిలకడగా 2-3 శాతం ఉంటున్నాయి.

**పంట వైవిధ్యం:**

- పంట వైవిధ్యంలో భాగంగా నూనె గింజలు, పప్పు ధాన్యాలు, ఉద్యాన పంటలకు ప్రాధాన్యమివ్వాలి.
- ఎంఎస్పీ (కనీస మద్దతుధర) విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుండటం పంట వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లవుతోంది. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ రాబడి వచ్చే పంటల సాగుకు రాష్ట్రాలు మొగ్గుచూపేలా చూడాలి. అప్పుడే రైతులకు రెట్టింపు ఆదాయం లక్ష్యం నెరవేరుతుంది.

**పరిశోధన, అభివృద్ధిలో పెట్టుబడులు:**

- వ్యవసాయ పరిశోధన, అభివృద్ధిలో పెట్టే ప్రతి రూపాయితో 11.2 రూపాయల విలువైన ఫలితాలు వస్తున్నాయి. ఎరువులు (0.88), విద్యుత్ రాయితీ (0.79) , విద్య (0.97), రహదారులతో (1.10) పోల్చితే ఇది అధికం. ఆహార భద్రతతో పాటు సామాజిక, ఆర్థిక కోణం పరంగానూ వ్యవసాయ రంగ పరిశోధన, అభివృద్ధి వ్యయం ముఖ్యం.

**ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగం:**

ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ఉన్న అవకాశాలను అన్వేషించాలి. నానో యూరియా, సేంద్రియ ఎరువుల వినియోగంవల్ల మృత్తిక సంరక్షింపబడుతుంది. అదే విధంగా ఉత్పాదకత పెరుగుతుంది.

**సాంకేతికత వినియోగం:**

డ్రోన్లు, కృత్రిమ మేధ (ఏఐ) వంటి సాంకేతిక వినియోగాన్ని వ్యవసాయ రంగంలో ప్రోత్సహించాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. తక్కువ ఖర్చు గల సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, స్టార్టప్లకు ఊతమివ్వాలి.



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022

# పట్టికలు

## చెల్లింపుల సమతౌల్యం

| క్ర. సం. | రకం | 2019-20 (యూఎస్ డాలర్ బిలియన్‌లలో) | 2020-21 (యూఎస్ డాలర్ బిలియన్‌లలో) | 2021-22 ( ఏప్రిల్-సెప్టెంబర్) |
|---|---|---|---|---|
| 1. | దిగుమతులు | 477.9 | 398.4 | 277.4 |
| 2. | ఎగుమతులు | 320.4 | 296.3 | 202.2 |
| **3.** | ట్రేడ్ బ్యాలెన్స్ | (-) **157.5** | (-) **102.1** | (-) **75.1** |
| **4.** | అగోచరాలు | | | |
| | (ఎ) వసూళ్ళు | 321.7 | 307.2 | 172.0 |
| | (బి) చెల్లింపులు | 188.8 | 181.1 | 99.9 |
| | (సి) నికర | 132.8 | 126.0 | 72.0 |
| **5.** | కరెంట్ అకౌంట్ బ్యాలెన్స్ | (-) **24.6** | (-) **23.9** | (-)**3.0** |
| **6.** | క్యాపిటల్ అకౌంట్ | | | |
| | **(i)** విదేశీ పెట్టుబడి | 44.1 | 80.0 | 25.4 |
| | విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (నికర) | 43.0 | 43.9 | 21.1 |
| | విదేశీ పెట్టుబడుల ప్రవాహం (నికర) | 1.4 | 36.1 | 4.2 |
| | **(ii)** రుణాలు (నికర)<br>(విదేశీ సహాయం, వాణిజ్య రుణాలు) | 25.6 | 6.9 | 10.4 |
| | **(iii)** బ్యాంకింగ్<br>(వసూళ్ళు మరియు చెల్లింపులు) | (-) 5.3 | (-) 21.0 | 4.4 |
| | (iv) రుణ సేవలు | (-) 0.069 | (-) 0.064 | (-) 0.059 |
| | (v) ఇతర మూలధనం (నికర) | 18.4 | (-) 2.1 | 25.3 |
| | (vi) తప్పులు, తొలగింపులు | 0.974 | (-) 347 | 0.526 |
| **7.** | మొత్తం క్యాపిటల్ అకౌంట్ | **84.1** | **63.3** | **66.1** |
| **8.** | మొత్తం బ్యాలెన్స్<br>(కరెంట్ అకౌంట్+ క్యాపిటల్ అకౌంట్) | **59.4** | **87.2** | **63.0** |



Scanned by TapScanner

## మొదటి-10 ఎగుమతి వస్తువులు

| | | యూఎస్ డాలర్లు బిలియన్‌లలో | | | | వాటా (శాతాలలో) | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ర్యాంక్ | వస్తువు | 2019-20 | 2020-21 | 2020-21 (ఏప్రిల్-నవంబర్) | 2021-22 (పి) (ఏప్రిల్-నవంబర్) | 2019 20 | 2020-21 | 2020-21 (ఏప్రిల్-నవంబర్) | 2021-22 (పి) (ఏప్రిల్-నవంబర్) |
| 1 | పెట్రోలియం ఉత్పత్తులు | 41.3 | 25.8 | 15.3 | 39.5 | 13.2 | 8.8 | 8.8 | 14.9 |
| 2 | ముత్యాలు, విలువైన రాళ్ళు, తక్కువ విలువైన రాళ్ళు | 20.7 | 18.1 | 9.8 | 18.1 | 6.6 | 6.2 | 5.6 | 6.8 |
| 3 | ఐరన్, స్టీల్ | 9.3 | 12.1 | 7.7 | 15.9 | 3.0 | 4.2 | 4.4 | 6.0 |
| 4 | ఔషధ సూత్రీకరణలు, జీవశాస్త్రాలు | 15.9 | 19.0 | 12.4 | 12.4 | 5.1 | 6.5 | 7.1 | 4.7 |
| 5. | బంగారం మరియు ఇతర విలువైన లోహాల అభరణాలు | 13.7 | 6.6 | 3.8 | 7.6 | 4.4 | 2.3 | 2.2 | 2.8 |
| 6. | సేంద్రీయ రసాయనాలు | 8.3 | 7.6 | 4.8 | 7.4 | 2.7 | 2.6 | 2.8 | 2.8 |
| 7. | విద్యుత్ యంత్రాలు, పరికరాలు | 9.0 | 8.1 | 5.1 | 6.4 | 2.9 | 2.8 | 2.9 | 2.4 |
| 8. | అల్యూమినియం, అల్యూమినియం ఉత్పత్తులు | 5.1 | 5.8 | 3.6 | 6.1 | 1.6 | 2.0 | 2.1 | 2.3 |
| 9. | ఐరన్, స్టీల్ ఉత్పత్తులు | 7.0 | 6.6 | 3.9 | 5.4 | 2.2 | 2.2 | 2.2 | 2.0 |
| 10. | సముద్ర ఉత్పత్తులు | 6.7 | 6.0 | 4.0 | 5.4 | 2.1 | 2.0 | 2.3 | 2.0 |
| | పై 10 వస్తువుల మొత్తం | 137.1 | 115.8 | 70.3 | 124.1 | 43.8 | 39.7 | 40.4 | 46.7 |
| | భారత్ మొత్తం ఎగుమతులు | 313.4 | 291.8 | 174.2 | 265.7 | 100 | 100 | 100 | 100 |

(పి) ప్రొవిజినల్ (తాత్కాలిక)



Scanned by TapScanner

RNI No. 70529/99 VIVEK April 2022, Regd. No. HQ/SD-298/2021-23,
Date of Posting : 27/28 March, Date of Publication : 25-3-2022

### మొదటి-10 దిగుమతి వస్తువులు

| | | యూఎస్ డాలర్లు బిలియన్‌లలో | | | | వాటా (శాతాలలో) | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ర్యాంక్ | వస్తువు | 2019-20 | 2020-21 | 2020-21 (ఏప్రిల్-నవంబర్) | 2021-22 (పి) (ఏప్రిల్-నవంబర్) | 2019 20 | 2020-21 | 2020-21 (ఏప్రిల్-నవంబర్) | 2021-22 (పి) (ఏప్రిల్-నవంబర్) |
| 1. | పెట్రోలియం: క్రూడ్ | 102.7 | 59.5 | 31.3 | 73.3 | 21.6 | 15.1 | 14.2 | 19.2 |
| 2. | బంగారం | 28.2 | 34.6 | 12.3 | 33.2 | 5.9 | 8.8 | 5.6 | 8.7 |
| 3. | పెట్రోలియం ఉత్పత్తులు | 27.8 | 23.2 | 13.1 | 24.1 | 5.9 | 5.9 | 5.9 | 6.3 |
| 4. | ముత్యాలు, విలువైన రాళ్ళు, తక్కువ విలువైన రాళ్ళు | 22.5 | 18.9 | 9.3 | 19.2 | 4.7 | 4.8 | 4.2 | 5.0 |
| 5. | బొగ్గు, కోక్ మరియు బ్రిక్వెట్‌లు మొదలయినవి | 22.5 | 16.3 | 9.7 | 18.9 | 4.7 | 4.1 | 4.4 | 4.9 |
| 6. | ఎలక్ట్రానిక్స్ భాగాలు | 16.3 | 15.3 | 8.7 | 14.5 | 3.4 | 3.9 | 4.0 | 3.8 |
| 7. | కూరగాయల నూనెలు | 9.7 | 11.1 | 6.8 | 12.2 | 2.0 | 2.8 | 3.1 | 3.2 |
| 8. | సేంద్రీయ రసాయనాలు | 12.2 | 11.1 | 6.3 | 11.2 | 2.6 | 2.8 | 2.9 | 2.9 |
| 9. | కంప్యూటర్ హార్డ్‌వేర్, పెరిఫెరల్స్ | 9.0 | 10.4 | 6.6 | 9.7 | 1.9 | 2.6 | 3.0 | 2.6 |
| 10. | ప్లాస్టిక్ ముడి పదార్థాలు | 10.4 | 9.7 | 5.2 | 9.5 | 2.2 | 2.5 | 2.4 | 2.5 |
| | పై 10 వస్తువుల మొత్తం | 261.3 | 210.1 | 109.3 | 225.9 | 55.0 | 53.3 | 49.7 | 59.2 |
| | భారత్ మొత్తం దిగుమతులు | 474.7 | 394.4 | 219.8 | 381.4 | 100 | 100 | 100 | 100 |

(పి) ప్రొవిజినల్ (తాత్కాలిక)

### ప్రధాన దేశాలతో భారతదేశ సరుకుల వాణిజ్య సంతులనం (అమెరికాడాలర్లు బిలియన్‌లలో)

| | | ఎగుమతులు | | దిగుమతులు | | వాణిజ్య సంతులనం | |
|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | దేశం | ఏప్రిల్-నవంబర్ 20 | ఏప్రిల్-నవంబర్ 21 (పి) | ఏప్రిల్-నవంబర్20 | ఏప్రిల్-నవంబర్21 (పి) | ఏప్రిల్-నవంబర్ 20 | ఏప్రిల్-నవంబర్ 21 (పి) |
| 1. | అమెరికా | 31.3 | 49.0 | 16.3 | 27.4 | 15.0 | 21.6 |
| 2. | బంగ్లాదేశ్ | 5.1 | 9.2 | 0.6 | 1.3 | 4.4 | 7.9 |
| 3. | నేపాల్ | 3.5 | 6.0 | 0.4 | 1.0 | 3.1 | 5.0 |
| 4. | టర్కీ | 2.3 | 5.1 | 0.9 | 1.3 | 1.4 | 3.8 |
| 5. | నెదర్లాండ్స్ | 3.8 | 6.9 | 1.9 | 2.8 | 1.9 | 4.1 |
| 6. | యూకే | 4.6 | 6.8 | 2.6 | 4.3 | 2.0 | 2.5 |
| 7. | ఇటలీ | 2.6 | 5.4 | 2.2 | 3.2 | 0.4 | 2.1 |
| 8. | కొరియా | 2.9 | 4.8 | 7.1 | 11.1 | - 4.2 | - 6.3 |
| 9. | ఖతార్ | 0.8 | 1.2 | 4.6 | 7.7 | - 3.8 | - 6.5 |
| 10. | యూఏఈ | 9.7 | 17.5 | 13.1 | 27.9 | - 3.4 | - 10.4 |
| 11. | సౌదీ అరేబియా | 3.6 | 5.8 | 9.2 | 19.2 | - 5.6 | - 13.4 |
| 12. | ఇరాక్ | 1.0 | 1.3 | 7.6 | 18.5 | - 6.6 | - 17.2 |
| 13. | స్విట్జర్లాండ్ | 0.9 | 0.9 | 5.8 | 17.8 | - 4.9 | - 16.9 |
| 14. | చైనా | 13.6 | 15.6 | 38.8 | 59.0 | - 25.2 | - 43.4 |

(పి) ప్రొవిజినల్ (తాత్కాలిక)

AP/TS



ఆల్ ఇన్ వన్ వాట్సాప్ గ్రూప్
Scanned by TapScanner